01ATP20F_01ATP20F.qxd 20-02-2026 PM 10:54 Page 1

# అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 21 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


- 10 హెచ్చి లకు 12,500 కట్టించుకోవాల్సి ఉండగా లక్ష దాకా వసూళ్లు
- ఉద్యోగం వచ్చినప్పటి నుండి ఓ లైన్మెన్ అగళి మండలంలో 25 ఏళ్లుగా ఇక్కడే విధులు
- రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ట్రాన్స్ఫార్మర్లకు అక్రమ వసూళ్లు
- ట్రాన్స్కో ఉద్యోగుల అవినీతిపై చర్యలేవి

## చేయి తడపనిదే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు రావే

**అగళి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

అగళి మండలంలో విద్యుత్ విద్యుత్ శాఖ ఉద్యోగులు లైన్మెన్లు రైతుల వద్ద నుండి ట్రాన్స్ఫార్మర్ల కోసం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒక ట్రాన్స్ఫార్మర్ కు 10 హెచ్పీలకు గాను 12,500 రైతులు చెల్లించాల్సి ఉండగా విద్యుత్ శాఖ ఉద్యోగులు లైన్మెన్లు 50 వేల నుండి లక్ష రూపాయల దాకా రైతులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మేము వ్యవసాయం చేయలేమని రైతులు బాధపడుతున్నారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ప్రత్యేకంగా మండలానికి ట్రాన్స్ఫార్మర్లను తెప్పించిన విద్యుత్ ఉద్యోగుల వేధింపుల వలన ఇంటిముందు జీవాలను నగలను అమ్ముకొని ట్రాన్స్ఫార్మర్ల కోసం లంచంగా ముట్ట చెబుతున్నారు దశాబ్ద కాలంగా ఉద్యోగులు అగళి మండలంలోనే విధులు నిర్వహిస్తూ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వేళల్లో ముసోళ్లకు పాల్పడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గతంలో పనిచేసిన ఇద్దరు ఏ ఈలు సైతం అవినీతికి పాల్పడ్డారు అని రైతులు విమర్శిస్తున్నారు రైతుల దగ్గర నుండి వసూలు చేస్తున్న విషయాన్ని పెద్దల సమక్షంలో రైతులు దృష్టికి తీసుకెళ్లారు మండలంలో విద్యుత్ శాఖ అవినీతి తారాస్థాయికి చేరిందని రైతులంటున్నారు విద్యుత్ ఉద్యోగులు అవినీతి పాల్పడుతున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు మాజీ ఎమ్మెల్సీ సైతం విద్యుత్ ఉద్యోగులు లైన్మెన్ లకు రైతులకు ఇబ్బందులు పెట్టవద్దని చెప్పినా సైతం పెడచెవిన పెట్టి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వారిపై గట్టి చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు

## నా కేర్ ఆఫ్ అడ్రస్ హిందూపురమే ..

### బాలయ్య సొంతింటి నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజలో బాలయ్య దంపతులు , విషెస్ చెబుతున్న గుండుమల, బికె పార్థసారథి

**హిందూపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

పుట్టింది చెన్నైలో.. పెరిగింది హైదరాబాదులో.. నేను సొంతంగా ఇల్లు కట్టుకుంటున్నది హిందూపురంలోనే.. నా కేర్ ఆఫ్ అడ్రస్ ఇక్కడే అని స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో శుక్రవారం ఉదయం 10:42 నిమిషాలకు బాలయ్య, వసుంధర దేవి దంపతులు సొంత ఇంటి నిర్మాణానికి వేద మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేశారు. హిందూపురం శివారు ప్రాంతంలో పెనుకొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొట్నూరు చెరువు కట్ట ఎదురుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సర్వే నంబర్ 445లో 81 సెంట్ల జాగా నందు ఇంటి నిర్మాణం ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావును ఇక్కడి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా గెలిపించిన ప్రజలు తనను కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించాలని కృతజ్ఞతలు చెప్పారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శరవేగంగా పనులు చేపడుతున్నామన్నారు. అభివృద్ధికి సహకరించిన టీడీపీనాయకులు, మీడియాకు ప్రత్యేకంగా చెప్పారు. ఇందుగలడు అందుగలడు ఎందెందు వెతికినా అందందేగలడుఅన్నట్టుగా..తానుఇక్కడ ఎమ్మెల్యేగా.. హైదరాబాద్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్గా.. సినీ హీరోగా ఉన్నానని చెప్పారు. విశాలమైన ఇల్లు తన కోసమే కాకుండా ఇక్కడికి వచ్చే కార్యకర్తలకు కూడా ఉపయోగపడేలా నిర్మాణం ఉంటుందని స్పష్టంచేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్లో తానుంటున్నఇల్లు నాన్నఎన్టీఆర్ కట్టించింది అనిచెప్పారు. తానుసొంతంగా ఇల్లు కట్టుకుంటున్నది హిందూపురంలోనే అని సంతోషంగా ఉందన్నారు. కాగా ధర్మవరం ఆర్అండ్బీ డివిజన్ నుంచి హిందూపురం కేంద్రంగా ఆశాఖ డివిజన్ ఏర్పాటుచేస్తూ రాష్ట్రప్రభుత్వం జీవోజారీ చేసిందని వెల్లడించారు. డివిజన్ కేంద్రం ఇక్కడ రావడానికి తనతోపాటు మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషి చేశారని చెప్పారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ పర్యవేక్షించారు. అనంతరం నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బాలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఎంపీ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దంపతులు, డీఎస్పీ మహేష్ దంపతులు, నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై బిజెపి యువమోర్చా కార్యకర్తలు దాడి

- జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, సిపిఐ నాయకులు - ఢిల్లీలో ఏదో జరిగిందని ఇక్కడ దాడి చేయడం ఏంటని ప్రశ్న



జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి పోలీస్ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ కామా సిపిఐ జిల్లా నాయకులు ,విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ సిపిఐ నాయకులు

**అనంతపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై శుక్రవారం సాయంత్రం బీజేవైఎం కార్యకర్తలు చేసిన దాడిని కాంగ్రెస్ జిల్లా నాయకత్వం, సిపిఐ జిల్లా నాయకత్వం తీవ్రంగా ఖండించింది. సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ జగదీష్ ను కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదాగాంధీ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి నాయకులు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యోగం రాష్ట్ర నాయకులు, శాలిని దాదా గాంధీ , సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణ స్వామి ,విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడు సునీల్ , ఆయన అనుచరులు కొందరు కలిసి కార్యాలయంపై రాళ్లు, కోడిగుడ్లు, టమోటాలతో దాడి చేసి, కార్యాలయ ప్లెక్సీలను చింపివేసి, తలుపులను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనతో కార్యాలయానికి ఆస్తినష్టంకలగడమే కాకుండా, అక్కడ ఉన్న సిబ్బంది, సమీప ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి అన్నారు..ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ఈదాడిజరిగినట్లు సమాచారం అన్నారు. దాడి సమయంలో బీజేవైఎం కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషణలు చేస్తూ, వ్యక్తిగతంగా బెదిరింపులకు పాల్పడినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

జిల్లా కార్యాలయాలపై మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్త పరిస్థితులను సృష్టించడా నికి ప్రయత్నించినట్లు పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నా, అవి చట్టబద్ధమైన , ప్రజాస్వామ్య మార్గాల్లోనే వ్యక్తం చేయాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది అన్నారు . కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కే చర్యగా నాయకులు అభివర్ణించారు. ఈ ఘటనపై తక్షణమే కేసు నమోదు చేసి, సంబంధిత సాక్ష్యాలను సేకరించి, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ సంఘటనపై జిల్లాఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ కార్యాలయాలకు తగిన భద్రత కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నగర కార్యదర్శి శ్రీరాములు ,కాంగ్రెస్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్ ,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర సమన్వయకర్త ఎనుముల నరేష్, ప్రధాన కార్యదర్శి సాయి, జిల్లా అధ్యక్షులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఉపాధి పనుల్లో గందరగోళం

- ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించినా ఫలితం శూన్యం - షోకాజ్ నోటీసులు అందజేసినా చలనం లేని సిబ్బంది - మండల ఉపాధి హామీ పనులపై కలెక్టర్ విచారణ జరిపించాలి

రాత్రి సమయంలో ఆన్లైన్లో రికార్డులు నమోదు చేస్తున్న సిబ్బంది, కార్యాలయంలోనే రాత్రిపూట భోజనం చేస్తున్న ఎన్ఆర్జిఎస్ సిబ్బంది

**లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

లేపాక్షి మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో గందరగోళం నెలకొంది. ఉపాధి హామీ పీడీ విజయేంద్రప్రసాద్, ఏపిడి శివానందనాయక్ గత వారంలో ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈనెల 20 లోపు పెండింగ్ పనులన్నింటినీ పూర్తిచేయాలని ఆదేశించారు. అయితే ఉపాధి హామీ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుండడం ఆశ్చర్యం. ఇప్పటికే ఉపాధి హామీ బిల్లులు తదితర విషయాలపై రెండుసార్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించినా ఫలితం లేకుండా పోయింది. వారం రోజులుగా ఏపిడి శివానంద నాయక్ పలు పర్యాయాలు ఉపాధి సిబ్బందికి షోకాజు నోటీసులు అందజేసినా ఫలితం మాత్రం శూన్యం. రాత్రి సమయాల్లో ప్రభుత్వ కార్యాలయాలు తెరిచి ఉండడంతో రికార్డులు తారుమారు

రాత్రిపూట తెరుచుకున్న ఎంపిడిఒ కార్యాలయం

అవుతున్నాయని ఉపాధి కూలీలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధి సిబ్బంది రాత్రి సమయంలో భోజనం సైతం ఇక్కడే తెచ్చుకొని రాత్రింబవళ్లు సంవత్సరం మొత్తానికి సంబంధించిన పనులను నమోదు చేస్తున్నారు. అయినా ఇంతవరకు ఆన్లైన్ చేయలేదని ఉన్నతాధికారులు ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ పనులు చేశారా ? పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేశారా ? అన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీ నిధులు కోట్లాది రూపాయలు డ్రా అవుతున్నాయి, అయితే పనులు మాత్రం కనిపించడం లేదు. లేపాక్షి మండల ఉపాధి హామీపై కలెక్టర్ విచారణ జరిపించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. 2024-25 సంవత్సరాల్లో మంజూరైన పనులు పూర్తిచేస్తే కానీ కొత్త పనులు ప్రారంభించడానికి వీలులేదని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. దీనిని గమనించిన ఉపాధి కూలీలు ఎప్పుడు మంజూరు అవుతాయో ఏమోనని అయోమయ స్థితిలో ఉన్నారు.

## అసెంబ్లీ వేదికగా వైసీపీ నిర్వాకాన్ని నిలదీసిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

### విద్యుత్ సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, మెటిరీయల్ ఇవ్వాలని విజ్ఞప్తి

**అనంతపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు సంబంధించిన పాసుపుస్తకాలపై తన ఫోటోలు వేసుకోవడమే కాకుండా రీసర్వే పేరుతో ఆందోళన సృష్టించారని.. రాప్తాడుఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ వేదికగా వైసీపీ నిర్వాకాన్ని ప్రశ్నించారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మరోసారి ప్రజాసమస్యలపై తనవాణి వినిపించారు. వైసీపీ పాలనలో విద్యుత్ రంగ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్తుతో పాటు విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గించారన్నారు. ఈ బడ్జెట్లో సుమారు 14వేల కోట్ల కేటాయించారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేశారని.. ఇంకా సోమలదొడ్డి, బండమీదపల్లి, మన్నీల, ఆలమూరు, వేపకుంట, దాదులూరు, న్యామద్దల గ్రామాలలో నూతన సబ్ స్టషన్లు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన 15వందల మంది రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర మెటీరియల్, 100కిలోమీటర్లు కేబుల్ మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సిబ్బంది కొరత ఉందని.. లైన్మెన్లు, ఏ.ఈలను నియమించాలని కోరారు. ఎన్ని చర్యలు తీసుకున్నా..

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత..

అక్కడక్కడ లో ఓల్టేజ్ సమస్య ఏర్పడుతోందని దీనిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూశాఖకు రూ"3868కోట్లు కేటాయించినందుకు ముఖమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాయలసీమ నేలపై పుట్టిన ఓ మహిళా ప్రజాప్రతినిధిగా, భూమి అంటే ఏంటి.. ఆ విలువ ఏంటి అనేది నాకు బాగా తెలుసన్నారు. భూమి అంటే కేవలం ఆస్తి కాదు రైతు భవిష్యత్తు అని సునీత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, రాజకీయ అక్రమాల వల్ల రాష్ట్రంలో భూముల రికార్డులు గందరగోళంగా మారాయాన్నారు. రైతు తన సొంత భూమి పత్రం చూసుకుని కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు పాసుపుస్తకంపై రాజముద్ర కాకుండా సైకో సీఎం ఫోటో వేసుకున్నారని విమర్శలు చేశారు. సుమారు 7వేల గ్రామాల్లో నిర్వహించిన రీసర్వేలో భారీ లోపాలు బయటపడ్డాయని.. 5వేల గ్రామాల్లో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాల్లో తీవ్రమైన తప్పులు దొర్లాయన్నారు. ఈ ప్రభుత్వంలో నిర్వహించిన గ్రామసభల్లో 7లక్షల 50వేల ఫిర్యాదులు రావడం గత పాలన వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. మేము ఎక్కడికి వెళ్లిన రెవెన్యూ సమస్యలే మాకు వినిపిస్తున్నాయన్నారు. భూ హక్కు పత్రాలపై రాజకీయ నేత ఫోటోలు ముద్రించడం పరిపాలనా అహంకారానికి నిదర్శనమని సునీత వ్యాఖ్యానించారు. సర్వేల్లపై బొమ్మల కోసం 7వందల కోట్లు, పత్రాలపై ఫోటోలకు 22కోట్లు ఖర్చు చేయడం ప్రజాధన దుర్వినియోగం కాదా అని వైసీపీని నిలదీశారు. వీటిన్నింటినీ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు సరి చేశారన్నారు. ఇది రైతుల నమ్మకాన్ని నిలబెట్టిన ప్రభుత్వం అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## తూతూ మంత్రంగా.... వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు...!

- పలు పాఠశాలలో స్టడీ అవర్స్ కు విద్యార్థులు వస్తున్నప్పటికీ టీచర్లు రాని వైనం - ఇక సెలవు రోజుల్లో అయితే పాఠశాలల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి - నైట్ విజిట్ లో స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులే చెబుతున్న వైనం - తెలిసినా పట్టించుకోని పలువురు హెచ్ఎంలు - లీప్ యాప్ లో ఎఫ్ఆర్ఎస్, ఫోటోలను పరిశీలిస్తే వెలుగులోకి వచ్చే అవకాశం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తుంది. అయితే ఈ యాక్షన్ ప్లాన్ ను పలు పాఠశాలల్లో తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారు. స్టడీ అవర్స్ కు విద్యార్థులు వెళుతున్నప్పటికీ టీచర్లు రావడంలేదని విషయాన్ని స్వయంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులే నైట్ విజిట్ కు వెళ్లిన ఇతర టీచర్లకు చెబుతుండడం గమనార్హం. జిల్లాలో అన్ని ప్రభుత్వ మేనేజ్మెంట్ లోని ఉన్నత పాఠశాలల్లో దాదాపు 18 వేలు మంది పదో తరగతి విద్యార్థులు చదువుతున్నారు. వచ్చేనెల మార్చి 16 నుండి పదో తరగతి పరీక్షలు కూడా ప్రారంభం అవుతున్నాయి. ఈ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే మంచి ఉద్దేశంతో విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా డిసిఈబి ద్వారా వందరోజుల యాక్షన్ ప్లాన్ ను తయారు చేయించి డిసెంబర్ 6 నుండి మార్చి 10వ తేదీ వరకు అమలు చేస్తున్నారు. ఆ యాక్షన్ ప్లాన్ ప్రకారంగా ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ఒక సబ్జెక్టు టీచర్ పాఠశాలకు హాజరై పదవ తరగతి విద్యార్థులకు గంట సేపు స్టడీ అవర్ నిర్వహించాలి. ఆ సమయానికి సబ్జెక్టు టీచర్ పాఠశాలకు హాజరైనట్లు ఎఫ్ఆర్ఎస్ వెయ్యాలి. అలాగే స్టడీ అవర్ నిర్వహించినట్లు ఫోటో కూడా తీసి లీప్ యాప్ లో అప్లోడ్ చేయాలి. తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు ఒక సబ్జెక్టు పరీక్ష నిర్వహించి ఆ పరీక్ష నిర్వహించిన టీచర్ ఐదు గంటల తర్వాత యాప్ లో ఎఫ్ఆర్ఎస్ వేసి ఫోటోను అప్లోడ్ చేయాలని ,ఆ మరుసటి రోజు పరీక్ష లో వచ్చిన మార్కులను యాప్లో అప్లోడ్ చేయాలని నిబంధన ఉంది. అయితే ఈ యాక్షన్ ప్లాన్ ను పలు పాఠశాలల్లో తూతూ మంత్రంగా అమలు చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఓ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా ఉదయం స్టడీ అవర్స్ నిర్వహించడం లేదని, విద్యార్థులు ఉదయం 8 గంటలకే పాఠశాలకు వస్తున్నప్పటికీ ఆయా సబ్జెక్టు టీచర్లు సమయానికి రాకుండా తొమ్మిది గంటలకు వస్తున్నారన్న విషయాన్ని.... అదే పాఠశాల లోని కొందరు టీచర్లు నైట్ విజిట్ కు పదో తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్ళినప్పుడు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు చెబుతున్నట్లు తెలిసింది. ఈ విషయం ఆ పాఠశాల హెచ్ఎం కు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని సమాచారం. ఈ పరిస్థితి ఆ ఒక్క పాఠశాల లోనేకాదు...చాలాపాఠశాలల్లో ఉందని సాక్షాత్తు అదే పాఠశాలల్లో పనిచేస్తున్న ఇతర టీచర్ల ద్వారా అందిన సమాచారం. సెలవు రోజుల్లో కూడా యాక్షన్ ప్లాన్ను మిగతా 4 లో...

## అంగరంగ వైభవంగా సిద్ధేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

- శివనామస్మరణతో మారుమారుమ్రోగిన దేవాలయ ప్రాంగణం - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

బ్రహ్మరథోత్సవ దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి గ్రామంలో వెలిసిన దక్షిణ భారతదేశంలోనే మానవృతిలో దర్శనమిచ్చే ఈశ్వరుని ప్రతిరూపం కలిగిన హేంజేరుసిద్దేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం బ్రహ్మ రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆలయ అర్చకులు స్వామి వారి మూల విగ్రహానికి తెల్లవారుజామునే అభిషేకం రుద్రాభిషేకం మిగతా 4 లో...

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైదరాబాద్ సిపి సజ్జనార్

దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న హైదరాబాద్ సిపి సజ్జనార్

**లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరొందిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్కుమార్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వాములకు సజ్జనార్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ లేపాక్షి ఆలయం ప్రముఖ పర్యాటక క్షేత్రంగా పేరొందిందన్నారు. దేశం నలమూలల నుండి ఆలయ సందర్శనకు పర్యాటకులు, భక్తులు రావడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బద్రి, చంద్రశేఖర్, అడ్వకేట్ సురేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సిపి సజ్జనార్కు నంది విగ్రహం జ్ఞాపిక అందిస్తున్న లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

→

02ATP27_02ATP27.qxd 20-02-2026 PM 10:27 Page 1



# న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

## పిఎసిఎస్ ఉద్యోగులు

రాయదుర్గం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ధర్నా చేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులు

సహకార సంఘాల్లో పనిచేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేయనున్నట్లు పిఎస్ఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు కెమెరాకు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో బ్యారియర్ భారీ ర్యాలీ నిర్వహిస్తూ అనంతరం ఎడిసిసి బ్యాంకు వద్ద ధర్నా ఆందోళన కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2051 సహకార సంఘాల్లో ఉద్యోగులు పనిచేస్తున్నట్లు ఈ మేరకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిర్వార్చాలని వారు కోరారు సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్సీ పాల్సి అమలు చేయాలని, జీవో 36 ను అమలు చేయాలని పదవి విరమణ వయసు రిటైర్మెంట్ తర్వాత అమ్ములు అయ్యే వేతన సవరణ తదితర డిమాండ్లతో వారు ప్రభుత్వాన్ని కోరారు కావున ప్రభుత్వం స్పందించి వెంటనే మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణారెడ్డి కేసీఆంజనేయులు సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార రథంలో బాల్య వివాహ ముక్త్ అవగాహన

బ్రహ్మ సముద్రం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ప్రచార రథంతో అవగాహన కార్యక్రమం దృశ్యం

మండలంలోని వేప్పలపర్తి గ్రామంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కళ్యాణ్ దుర్గం సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న మిషన్ శక్తి కోఆర్డినేటర్ బి ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రచార రథం లో వేప్పలపర్తి గ్రామంలో లక్ష్మీరంగనాథ దేవాలయం నందు బాల్య వివాహాలు జరపరాదని పురోహితులు కమిటీ సభ్యులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. బాల్య వివాహాలు అరికట్టడం అందరి బాధ్యత మరియు గ్రామంలో ప్రచారం చేస్తూ 18 సంవత్సరాలు నిండే వరకుబాలికలకు ,21 సంవత్సరాలు నిండే వరకు బాలురకు వివాహం జరుపకూడదు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం జరిగిన ఎడల రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది. బాల్య వివాహాల వలన అమ్మాయిల వారి చదువుకు, అభివృద్ధికి వారి హక్కులకు ఆటంకం కలుగుతుంది. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన రక్తహీనతకు గురి అవుతారు తక్కువ బరువు ఉండే పిల్లలు జన్మిస్తారు ఒక్కోసారి తల్లి బిడ్డ మరణించే అవకాశం ఉన్నది ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలంటే బాల్య వివాహాలను అరికట్టాలి అని గ్రామంలో ప్రచారం జరపడం జరిగినది తర్వాత వేపులుపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హెచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు ఎక్కడైనా వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్1098,, పోలీస్ హెల్ప్ లైన్ 100 సమాచారం అందించాలని తెలిపారు ఈ వయసులో అమ్మాయిలు ఆకర్షణ పేరుతో మోసపోయే అవకాశం ఉంది మొబైలు వాట్స్ అప్ వాటికి దూరంగా ఉండాలని చదువుకునే వయసులో చదువుపై దృష్టి సారించి, అనుకున్న లక్ష్యాలను సాధించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిపిఓ మంజునాథ్, 1098 సిబ్బంది ఇర్ఫాన్ హుస్సేన్, కామాక్షి, నిర్మల, సూపర్వైజర్ రామాంజనమ్మఅంగన్వాడీ టీచర్లు లక్ష్మీదేవేంద్రమ్మ శృతి, బూసప్ప వెంకటేశుల వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# పొలం ఉన్న రైతుకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి ఏవో మహేష్

కంబదూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఏవో మహేష్

మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం నందు శుక్రవారం రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను ఏవో మహేష్ పరిశీలించారు. రైతు విశిష్ట సంఖ్య నమోదును వేగవంతం చేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య ఆధారంగానే రైతులకి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, ఇతర ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. కాబట్టి రైతులు ఇంకా రైతు శిష్ట సంఖ్య నమోదు చేయించు కోని రైతులు వెంటనే రైతు యొక్క ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయినా ఫోన్ తో సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది చందన, మోనిక, తిమ్మరాజు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# గవిమఠం బ్రహ్మోత్సవాలు ప్రత్యేక ఆకర్షణ గజలక్ష్మి

తుంకూరు నుండి ఉరవకొండకు వచ్చిన మఠం ఏనుగు

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పట్టణంలో సంచరిస్తున్న గవిమఠం ఏనుగు (గజలక్ష్మి)

గవిమఠం సంస్థానంలో వెలసిన చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మఠం ఏనుగు (గజలక్ష్మి) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గవిమఠం శాఖ మఠమైన కర్ణాటక రాష్ట్రం తుంకూరులో ఉండే ఏనుగును ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు, ఇతరత్రా ముఖ్యమైన కార్యక్రమాలకు ఉరవకొండకు తీసుకురావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే ఈనెల 21వ తేదీ శనివారం నుండి చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండడంతో గురువారం ఏనుగు గవిమఠానికి చేరుకుంది. శుక్రవారం గజలక్ష్మి పట్టణ వీధుల్లో సంచరించగా పిల్లలు పెద్దలు ఎంతో ఆనందంగా తిలకించి ఏనుగుకు ఆహార పదార్థాలను అందించి ఆశీర్వచనాలు పొందడం కనిపించింది. బ్రహ్మోత్సవాల అనంతరం ఏనుగును తిరిగి తుంకూరుకు తరలించనున్నారు.

# బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

మృతి చెందిన నరేష్

గుత్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గుత్తి - పత్తికొండ రహదారిపై గురువారం రాత్రి బైక్ అదుపు తప్పడంతో తలారి నరేష్ (30) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన నరేష్ అతిగా మద్యం సేవించి గుత్తి నుండి ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి శ్రీసాయి డిగ్రీ కళాశాల ఎదురుగాకిందపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతని ఒంటిపై ఎలాంటి గాయాలు లేవు. గుండెపోటుతో మరణించినట్లుగా వైద్యులు పేర్కొన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# బహిరంగ మార్కెట్లో భారీ దందా...!

- ఎంఆర్పీకి మంగళం సిగరెట్ డిస్ట్రిబ్యూటర్ ఇష్టారాజ్యం
- పాకెట్ పై అక్షరాలా అరవై రూపాయల అదనపు దోపిడీ
- వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్న వైనం
- వ్యాపారి కాసుల వేటలో సామాన్యుడి బలి




హిందూపురం టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ వస్తువునైనా గరిష్ట రిటైల్ ధర ఎమ్మార్పీ కంటే ఎక్కువకు అమ్మకూడదు. కానీ, సిగరెట్ మార్కెట్లో మాత్రం సీన్ రివర్స్‌లో ఉంది. డిస్ట్రిబ్యూటర్ సృష్టించిన కృత్రిమ కొరతతో చిరు వ్యాపారులు, వినియోగదారులు బలి పశువులవుతున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతూ, సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నారు కొందరు కేటుగాళ్లు. కేంద్ర ప్రభుత్వం సిగరెట్లపై జీఎస్‌టీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే. అయితే, కొత్త ధరలతో కూడిన స్టాకు ఇంకా మార్కెట్లోకి రాలేదు. ఈ లోపే హిందూపురంలోని మోతుకపల్లి వద్ద ఉన్న సంబంధిత ఐటిసి డిస్ట్రిబ్యూటర్ తమ వద్ద ఉన్న పాత స్టాకును గోడౌన్లలో దాచిపెట్టి, మార్కెట్లో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. వాస్తవానికి ఒక ఐటిసి కింగ్ సిగరెట్ ప్యాకెట్ ధర ఎంఆర్పి రేటు 170 రూపాయలు అయితే హిందూపురంలో రిటైల్ షాపులలో 170 రూపాయలు ఉన్న సిగరెట్ పాకెట్ ను 230 రూపాయల వరకు విక్రయిస్తున్నారు, వంద రూపాయలు ఎమ్మార్పీ ఉన్న చిన్న గోల్డ్ సిగరెట్ పాకెట్ 130 రూపాయలకు విక్రయిస్తున్నారు. వినియోగదారులు ఇదేమిటని ప్రశ్నిస్తే తమకు స్టాకు ఇచ్చే ఐటిసి డిస్ట్రిబ్యూటర్ రేటు పెంచాడని స్టాకు ఇవ్వడం లేదని రిటైలర్లు అంటూ సమాధానమిస్తున్నారు. ఐటిసి డిస్ట్రిబ్యూటర్, పట్టణంలోని కొందరు హోల్‌సేల్ వ్యాపారులు సిండికేట్ గా మారి ధరలను అడ్డగోలుగా పెంచేస్తున్నారు. రిటైల్ షాపులకు సిగరెట్లు విక్రయించే డిస్ట్రిబ్యూటర్ జిఎస్టి బిల్లు ఇవ్వకుండా తెల్ల కాగితంపై ధరలు మొత్తాన్ని రాసి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా అది నేరం. కానీ ఇక్కడ పదుల రూపాయలను అదనంగా గుంజుతున్నారూ. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీస్ లాభను మార్చడంతో ఇలా కొందరు వ్యాపారులు ఆసరాగా చేసుకుని ఇష్టారాజ్యంగా సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. అక్రమంగా నిల్వ చేసిన పాత స్టాకును అధిక ధరలకు విక్రయిస్తూ ఐటీసీ డిస్ట్రిబ్యూటర్ లక్షలు గడిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి, హిందూపురంలోని సిగరెట్ గోడౌన్లపై దాడులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. సిగరెట్ సిండికేట్ గుట్టు రట్టు చేసి, అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ వాసులు కోరుతున్నారు. ఇదే విషయంపై తూనికలు కొలతల శాఖ హిందూపురం ఇన్స్పెక్టర్ శివశంకర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రయించడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కుమార్తె వివాహానికి బాలయ్యకు నవీన్ ఆహ్వానం

హిందూపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

బాలయ్యతో భగీరథ నవీన్

పేట వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ చంద్ర తన కుమార్తె సెజల్ ప్రమథ్‌ల వివాహానికి హాజరుకావాలని ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు నవీన్ తో పాటు కాబోయే నూతన వధూవరులు కూడా పాల్గొని ఆహ్వానించడం విశేషం. ఈ సందర్భంగా కాబోయే దంపతులకు బాలయ్య శుభాకాంక్షలు తెలిపారు.

# దాహం తీర్చుకోవడానికి బావిలో దిగి మృతి చెందిన చిరుత

రాయదుర్గం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మృతిచెందిన చిరుతను బయటకు తీస్తున్న ఫారెస్ట్ అధికారులు

రాయదుర్గం పట్టణం ఎల్లమ్మ కొండ ఏనుగులు బావిలో దాహం తీర్చుకోవడానికి బావిలో దిగి బురదలో ఇరుక్కొని బయటకు రావడానికి సాధ్యం కాకపోవడంతో ఊపిరాడక చిరుత పులి మృతి చెందినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. గురువారం రాత్రి మృతి చెందినట్లు ఉదయం వాకింగ్ కు వెళ్లిన అగ్నిమాపక సిబ్బంది ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో అధికారులు వచ్చి బురదలో ఉన్న బురదలో మృతి చెందిన చరిత్ర బయటికి తీసి అక్కడే పోస్ట్ మార్టం నిర్వహించారు కేవలం బురదలో ఇరుక్కుని మృతి చెందినట్లు పోస్టుమార్టం లో తెలుస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# కాపునాడు నియోజకవర్గ అధ్యక్షునిగా... చుండూరు నరేంద్రరాయల్

- నియమించిన జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్

నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన నరేంద్రరాయల్

గోరంట్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చుండూరువాండ్లపల్లి గ్రామానికి చెందిన చుండూరు నరేంద్రరాయల్‌ను కాపునాడు పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో సొంత సామాజికవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తానని నూతన నియోజకవర్గ అధ్యక్షులు నరేంద్రరాయల్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గోరంట్లలో ఇండస్ట్రియల్ విజిట్ చేసిన...బూదిలి విద్యార్థులు

గోరంట్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సూపర్ మార్కెట్‌ను సందర్శిస్తున్న విద్యార్థులు

ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా రిటైల్ వ్యాపారాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బూదిలి హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల యమునా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని సాయి సూపర్ మార్ట్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వస్తువుల ఎంఆర్‌పి, జిఎస్‌టితో పాటు రిటైల్ వ్యాపారంలో భాగంగా కస్టమర్లతో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ ప్రమీల, యమునా, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగలింగేశ్వరస్వామి రథోత్సవ వేడుకలు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

భక్తుల కోలాహాల మధ్య కదులుతున్న స్వామివారితేరు

భక్తుల కోలాహాలం మధ్య నాగలింగేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగ జరిగాయి. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం నాగలాపురం, చెర్లోపల్లి గ్రామాల మధ్య వెలిసిన నావలింగేశ్వర స్వామి రథోత్సవ వేడుకలను ఆ గ్రామాల ప్రజలతోపాటు ఇటు ఆంధ్ర ప్రాంతంలోని పలు ప్రాంతాల నుంచి అటు కర్ణాటక ప్రాంతంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు హాజరై భక్తి శ్రద్ధతో స్వామివారి వేడుకలను నిర్వహించారు. వేకువజామున అర్చకులు నాగలింగేశ్వరస్వామి శివలింగంను ప్రత్యేక జలాలతో శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి స్వామివారిని ఉత్సవాలకు సిద్ధంచేశారు. స్వామివారిమడితేరును ఉదయం దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు అనంతరం ఆవరణలో మడుతేరు నిర్వహించి ఆలయం కు చేర్చారు. అనంతరం స్వామివారికి ఆకులపూజ, పుష్పాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన లాంటి పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. సాయంకాలం స్వామివారి రథోత్సవం దేవాలయం నుండి భక్తుల కోలాహాల మధ్య అంగరంగ వైభవంగ సాగింది. స్వామివారి ఉత్సవాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొని రథోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి రథోత్సవ వేడుకల సందర్భంగ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ శాంతి భద్రతల దృష్ట్య ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలుగకుండ జాగ్రత్తలు చేపట్టారు.

# గర్భవతులకు ఆలయ చైర్మన్ అన్నదానం

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 65 మంది గర్భవతులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటచిరంజీవి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటచిరంజీవి వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం రామమణి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కరణం రామానందన్ ఆధ్వర్యంలో గర్భవతులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రామానందన్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రైలు కంపార్ట్‌మెంట్‌లో చైన్ స్నాచింగ్

గుత్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అగంతకుడు చోరీ చేయగా మిగిలిన చైను , బాధితురాలు

గుత్తి రైల్వే స్టేషన్‌లో గురువారం రాత్రి ఓ ప్రయాణికురాలి వద్ద బంగారు ఆభరణాలను గుర్తుతెలియని అగంతకులు చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ ఎక్స్రెస్ రైలు 12786 లో ఎస్6 కోచ్‌లో అరుణ అనే మహిళా ప్రయాణికురాలి వద్ద రెండు తులాల విలువైన బంగారు చైను అపహరించారు. ఆమె ప్రతిఘటించడంతో కొంత మేర చైన్ వదిలేసి పరారీ అయ్యారు. తదుపరి అర్ధరాత్రి రైలు నెంబర్ 16339లో చెంగల్పట్టుకు చెందిన లీలావతి అనే ప్రయాణికురాలి వద్ద చైనును అపహరించేందుకు చోరులు విఫలయత్నం చేశారు. ఈ సంఘటనపై బాధితులు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# దాదులూరు పోతులయ్య జాతర ప్రారంభం

కనగానపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అలంకరణలో దాదులూరు పోతులయ్య స్వామి

మండలంలోని దాదులూరు గ్రామంలో వెలసిన శ్రీ దాదులూరి పోతులయ్య స్వామి జాతర శుక్రవారం ప్రారంభమైంది. అందులో భాగంగా రామగిరి మండలం గంతి మర్రి గ్రామం నుండి పోతురాజుల బండారు పూజ, త్రిశూలం పూజ అలాగే కలికివాండ్లపల్లి బీజారి వారి యలవ పూజ చేయడం జరిగింది. నేడు శనివారం జ్యోతులు, బోనాలు ఫలహార బండ్లు దేవాలయం ప్రదక్షిణలు కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ఆదివారం గావుల మహోత్సవం జరగనున్నట్లు ఆలయ కమిటీ, గ్రామస్తులు తెలిపారు.

# సమిష్టిగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం..!

సమీక్షా సమావేశంలో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు

మఠం, తేరు వీధిలో చేపట్టే ఏర్పాట్లపై క్షేత్ర పరిశీలన

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్ర స్వామి, సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

గవిమఠ సంస్థానంలో కొలువైన చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమిష్టిగా విజయవంతం చేద్దామని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఈనెల 21వ తేదీ నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న దృష్ట్య శుక్రవారం స్థానిక గవిమఠంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గవిమఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ తో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లపై ఆరా తీసిన ఆర్డీవో వివిధ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన అడ్డపల్లకి ఉత్సవం, బసవేశ్వర వాహనోత్సవం, బ్రహ్మరథోత్సవం, లంకా దహనం కార్యక్రమాల రోజుల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుంది కాబట్టి ఆయా రోజుల్లో భక్తులకు తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భక్తులు ఎక్కడా అసౌకర్యానికి గురికాకుండా పూర్తి భద్రత కల్పించాలన్నారు. అంతకు ముందు ఆర్డీవో గవి సిద్ధేశ్వర స్వామి, మఠం తొలి పీఠాధిపతి జగద్గురు కరిబసవ రాజేంద్ర మహాస్వామి జీవ సమాధిని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి, ఉత్తరాధికారి డాక్టరు కరిబసవ రాజేంద్ర మహాస్వామిను మర్యాదపూర్వకంగా కలిశారు. గవిమఠంతో పాటు తేరు వీధిలో కలియతిరిగిన ఆర్డీవో బ్రహ్మ రథోత్సవం రోజు రథం సజావుగా సాగడానికి రోడ్డును చదునుచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసీల్దార్ పాటిల్ భోగనగౌడ్, ఎస్సై పి.జనార్దన్ నాయుడు, మేజర్ గ్రామపంచాయతీ పరిపాలన అధికారి, డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ, ఆర్డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయిని తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తేరు వీధిని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

# స్మశాన వాటికల కోసం జీపు యాత్రను విజయవంతం చేయండి

ఎస్సీ ఎస్టీ జేఏసీ కురాకుల పల్లి గోపాల్

కంబదూరు , ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

స్మశాన వాటిక జీపు యాత్ర కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పేద ప్రజలకు ఇబ్బందిగా మారిన స్మశాన వాటికలు వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ మండల అధ్యక్షులు గోపాల్ అన్నారు. శుక్రవారం కంబదూరు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు మార్చి 5 వ తేదీన తలపెట్టిన స్మశాన వాటికల జీపు యాత్రను విజయవంతం చేయాలని కరపత్రాలు గోపాల్ విడుదల చేశారు. ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి గారు పిలుపుమేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్మశాన వాటికలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని నియోజకవర్గాలలో జీపు యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఒంటారెడ్డి పల్లి నాగరాజు కార్యదర్శి కంబదూరు బాలు ,జేఏసీ సభ్యులు సత్య ప్రకాష్, మహేంద్ర, మనో, వంశీ, మధు , చందు, బన్ని తదితరుల పాల్గొన్నారు.

# బాల్యవివాహాల వలన ఎన్నోఅనర్థాలు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న అడ్వకేట్

నేడు గ్రామీణ, పట్టణ పురాంతాలు బాల్య వివాహాలు నిర్వహించడం జరుగుతోందని దానిని నివారించి చట్టాలపై ప్రజలలోన విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, బాల్య వివాహాల వలన బాలికలు ఎన్నో అనర్థాలకు గురియవుతున్నారని పుట్టపర్తి పానల్ అడ్వకేట్ విజయభారతి పేర్కొన్నారు. శుక్రవారం యనమలపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహాల నివారణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు విజయభారతి, రామిరెడ్డి, క్రిష్టప్ప,సాయికుమార్, ఎంఈఓ బొల్లెప్రసాద్ ప్రధానోపాధ్యాయులు రఫీ, ప్రసంగించారు. ఈ సందర్భంగా జయభారతి మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లలకే వివాహాలు చేయాలని అలా చేయనీయడల చిన్న వయసులే వివాహాలు చేస్తే వారి శరీర ఎదుగుదల నిలిచిపోయి వివిధ అనారోగ్యాలకు గురి అవుతారని తెలిపారు. అంతేకాక మైనర్ బాలికలకు పెళ్లి చేసుకున్న వారు సైతం వారు గర్భం దాలిస్తే ఫోక్సో చట్టం కింద శిక్షార్హులు అవుతారని ఇటీవల మన పుట్టపర్తి మండలంలోని ఒక కేసు నమోదు అయిందని ఆమె తెలిపారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగితే వెంటనే 1098 కి ఫోన్ చేయాలని తెలిపారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు బాగా చదువుకొని బాలురు సహాయ సహకారాలు అన్ని విషయాలలో బాలికలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది లక్ష్మన్, ఎనమలపల్లి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ క్రీడాకారుల ఎంపిక

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఎపిఎఫ్ ఆర్ తోనే

వ్యవసాయ అధికారి చిన్న వీరస్వామి

నార్పల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

నార్పల మండల పరిధిలో సుమారు 2450 మంది రైతులు ఇంకా ఏపీ ఎఫ్ ఆర్ ( ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రేజిస్టర్) నమోదు చేసుకోలేదని మండల వ్యవసాయ అధికారి చిన్న వీర స్వామి శుక్రవారం తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏపీ ఎఫ్ ఆర్ తోనే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. రైతులు తమకు సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, అవసరమైన వివరాలతో ఎపిఎఫ్ ఆర్ ప్రక్రియను ఈ నెల 28వ తేదీ లోగా పూర్తి చేసుకో వాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన వివిధ పథకాల ప్రయోజనాలు అందు బాటులోకి వస్తాయన్నారు. ఎపిఎఫ్ ఆర్ నమోదు చేయని రైతులకు పథకాల ప్రయోజ నాలు ఆలస్యమయ్యే అవకాశం ఉంటుందన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన తరిమెల వంశీ గోకుల్ రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

శింగనమల,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఆనంద రావుపేట గ్రామానికి చెందిన నడిపి ఆంజనే యులు కుమారుడు మునీ ంద్ర. దీపిక వివాహానికి కోటకొండ దేవస్థానం నందు శుక్రవారం వైఎస్ ఆర్సిపి నాయకుడు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ముచ్చుకోట బాలు, ఆదినారాయణ,కొండ కాయలు మునీంద్ర, పూజారి మోళి, చిటూరు రమేష్, బి కే ఎస్ రామాంజనేయులు ,చాకలి నాగేంద్ర, పూజారి సుదర్శన, గుండమ కాటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న మోహన్ నాయుడు

శింగనమల,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్త జింక ప్రసాద్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెం దాడు.విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ నాయకుడు నల్లాని మోహన్ నాయుడు మృతుడి నివా సానికి వెళ్లి వారికుటుంబ సభ్యులను పరామర్శిం చారు.కుటుంబానికి ధైర్యం చెబుతూ రూ.5,000 రూపాయలు ఆర్థిక సహా యం అందజేశారు. కష్టకాలంలో పార్టీ అండగాఉం టుందని వారి కుటుం బా నికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని, వారికి ఏ సమస్య వచ్చినా టిడిపి కుటుంబంలా అండగా నిలుస్తుందని అన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జింక ప్రసాద్ భౌతికయానికి నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్ర మంలో రాయపాటి నవీన్ కుమార్, నీళ్లపాలు మల్లీ, బాల కుల్లాయప్ప ,జూటూరు కుల్లాయప్ప, యరప్ప, యం. రాజన్న, యం.కుల్లా యప్ప, రామ కృష్ణ, ఓలయ్య , సుబ్బన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అపవిత్రంచేసిన సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి

డేగల కృష్ణమూరి

శింగనమల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

రాష్ట్ర శాసనమం డలిలో శుక్రవారం వెంకటేశ్వర స్వా మి చిత్రపటాలను చెప్పులు వేసుకుని ప్లే కార్డులుగా ప్రద ర్శిస్తూ వైసీపీ సభ్యులు ర్యాలీగా రావడం హిందువుల మనో భావాలను దెబ్బతీయడమేఅని రాష్ట్ర పంచాయ తీరా జ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణ మూర్తి విమర్శించారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రక టన విడుదల చేస్తూ రాజకీయాల్లో ఎంత దూరమైనా వెళ్లొచ్చు కానీ కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే వెంక టేశ్వర స్వామిని రాజకీయాల్లోకి లాగడం సరికా దుఅన్నారు. వెంటనే ప్లే కార్డులు ప్రదర్శించిన వారిని సస్పెండ్ చేయాలన్నారు.

## ఒక వ్యక్తి ఒక చోటే ఓటు కలిగి ఉండాలి

### - నియోజకవర్గ ఎన్నికల అధికారి మల్లికార్జునుడు

మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి మల్లికార్జునుడు

శింగనమల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ఒక వ్యక్తి ఒక చోటే ఓటు కలిగి ఉండాలిని నియోజ కవర్గ ఎన్నికల అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో నియోజవర్గ స్థాయి అ ఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టులో చనిపో యిన వారి పేరు ఉంటే వారి కుటుంబ సభ్యుల నుంచి ఫారం 7 తీసుకొని చని పోయిన వారి ఓటు తొలగిం చాలన్నారు. ఎవరైనా డోర్ నెంబర్ మార్చుకో వాలంటే 15 రోజుల్లో వారి డోర్ నెంబర్ మార్చడం జరుగుతు ందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ వార్డులకు బిఎల్ఓలను నియ మించుకోవా లన్నా రు. ఈ సమావేశంలో శింగనమల తహసిల్దార్ శేషారెడ్డి. ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ హబీబా కానుం. గార్లదిన్నె తహసిల్దార్ బి ఈర మ్మ. యల్లనూరు డిప్యూటీ తాసిల్దార్ జి మునీంద్ర. బుక్కరాయ సముద్రం డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్. మండల కార్యదర్శి మధు యాదవ్. తెలుగుదేశం పార్టీ నుండి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఆదినారాయణ. పొడరాల రవీంద్ర. చేదల్ల నారాయణస్వామి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్వి నారాయణ. బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబీరెడ్డి. తదితరులు హాజరయ్యారు.

## ఈద్గామైదానాన్ని అందంగా తీర్చి దిద్దుతాం. ఎంపీడీఓ భాస్కర్

ఈద్గా మైదానాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాత మరువవద్ద ఉన్న ఈద్గా మైదా నాన్ని శుక్రవారం ఎంపీడీఓ భాస్కర్ ముస్లిం మత పెద్దలతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ముస్లింలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముస్లింలకు పవి త్రమైన రంజాన్. బక్రీద్ పండుగలకు మండల పరిధిలోని ముస్లింలం దరూ ఇక్కడకు చేరుకొని నమాజు చేస్తామని తెలిపారు. అయితే వర్షాలకు నేలంతా గుంతలు. గడ్డితో నిండిపోయిందని అన్నారు. ప్రభుత్వం ఈద్గా మైదానాన్ని బాగు చేయాలని కోరారు. వెంటనే ఎంపీడీఓ భాస్కర్ విషయాన్ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి తీసుకుపోవడంతో ఆమె ఈద్గా మైదా నం రిపేర్ చేయడానికి 2 లక్షల యాభై వేల రూపాయలు నిధులు విడుదల చేసినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తవలి నూర్ మొహమ్మద్. డీలర్ మసూద్ వలి ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు పెంచే బాధ్యత ప్రభుత్వానిదే

### ఎ.పీ. సమగ్ర శిక్ష,కేజీబీవీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫోరం జేఏసీ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష మరియు కేజీబీవీ పరిధిలో పని చేస్తున్న వేలాది మంది కాం ట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యపు వైఖరి పట్ల ఎ.పీ. సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల ఫోరం జేఏసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అదనపు నిధులను సమర్థవంతంగా వినియోగించి, ఉద్యోగుల కనీస వేతనా లు, ఎంటిఎస్ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపులను తక్షణమే పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని ఉమ్మడి జిల్లా చైర్మన్ డా.కె. విజయ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ అంశాలలో కొన సాగుతున్న జాప్యం ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తుందన్నారు. సమగ్ర శిక్ష , కేజీబీవీ లలో విధులు నిర్వ హిస్తున్న సిబ్బంది అందరికీ సమాన వేత నాలు, ఉద్యోగ భద్రత, సామా జిక భద్రతా కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం యొక్క రాజ్యా ంగబద్ధమైన బాధ్యత అని హైకోర్టు మరి సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొన్నా యన్నారు. ఇప్పటికే కేంద్ర నిధులతో నడు స్తున్న అనేక రాష్ట్రాలలో పంజా బ్, సిక్కిం, మణిపూర్ మేఘా లయ, హిమాచల్ ప్రదేశ్ ,మ ధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేత నాలు ఉద్యోగ భద్రత కల్పిస్తున్నాయన్నారు. కావున మన రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఇప్ప టికే ఇచ్చినటు వం టి మినిమం టైం స్కేల్ జీవోను అమలు చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి "యువగళ"లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చా లన్నారు. ముఖ్యమంత్రి జారీ చేసిన జి.ఓ. నెం. 24ను కేజీబీవీ ఉద్యోగు లకు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. హైకోర్టు మరియు సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ కేజీబీవీ ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన గుర్తించే చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే డీఎస్సీలో ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ పద్మశ్రీ

అనంతపురం న్యూటౌన్ ,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (ఆటానమస్) లో బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్) విద్యార్థులు పి. సిద్ధేశ్ కుమార్, వి. వరుణ్ కుమార్ మంగళగిరిలోని రతన్ టాటా ఆవిష్కరణ కేంద్రం ( రితి)లో ఈనెల 23 నుండి 27 వరకు నిర్వహించనున్న ఎంటర్ప్రెన్యూర్షిప్ బూట్ క్యాంపు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణం అని, కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ శుక్రవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..... బూట్ క్యాంప్లు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణా లు, సృజ నాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యాపార ప్రణాళిక రూపకల్పన వంటి ఎంటర్ప్రెన్యూరియల్ నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇటు వంటి శిక్షణా కార్యక్రమాలు యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని, సమాజ అభివృద్ధికి దోహదపడే కొత్త ఆలోచనలు మరియు స్టార్టప్లకు మార్గం సుగమం చేస్తాయని ఆమె వివరించారు. ఇటువంటి కార్యక్రమాల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని తమ వ్యాపార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎంటర్ప్రెన్యూర్షిప్ కో ఆర్డినేటర్ శ్రీ పి. శ్రీనివాసులు మాట్లాడు తూ.....ఈ బూట్ క్యాంప్ ద్వారా విద్యార్థులు వ్యాపార అవకాశాల గుర్తింపు, మార్కెట్ విశ్లేషణ, ఆర్థిక నిర్వహణ, మరియు స్టార్టప్ నిర్వ హణ వంటి అంశాలపై అనుభ వాత్మక అవగాహన పొందుతారని తెలిపారు. అదేవిధంగా వాణిజ్య విభాగాధిపతి ఎం.వెంకటస్వామి మాట్లాడుతూ .....ఇలాంటి శిక్షణా కార్యక్ర మాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడ మే కాకుండా , స్వయం ఉపాధి వైపు దృష్టి సారించేందుకు ప్రేరణ నిస్తాయని పేర్కొన్నారు. విద్యా ర్థులు తమ విద్యతో పాటు వ్యాపా ర దృక్పథాన్ని కూడా అబి. వృద్ధి చేసుకోవాలని, సమాజ అవసరా లకు అనుగుణంగా నూతన ఆలో చనలను ఆచరణలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు శ్రీరాములు నాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున, కేసాలు, సుమం గలి, శర్మిల, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి - సీపీఐ డిమాండు

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)

అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని డిమాండు చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి బి. రమణయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భ ంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమా నత్వం, మానవ గౌరవం వంటి విలువలు ప్రస్తుత పాలనలో కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలకు తగిన నిధులు కేటాయించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్న ప్పటికీ, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లోపం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తగిన సౌకర్యాలు లేకపోవడంతో సామాన్య ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధార పడాల్సి వస్తోందన్నారు. ఉపాధి రంగంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం ఖాళీ ఉద్యోగాల భర్తీ ఆలస్యం కావడంతో యువతలో నిరాశ పెరుగుతోందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరి స్తోందని, భూములు, సహజ వనరు లను పెద్ద సంస్థలకు కేటాయిం చడం వల్ల స్థానిక ప్రజల జీవనోపాధి దెబ్బతిం టోందని ఆరోపిం చారు.సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో నిజ మైన సామాజిక న్యాయం నెలకొల్పాలంటే బిఆర్ అంబేద్కర్ చూపిన సమాన త్వం, న్యాయం, స్వాతంత్రం సూత్రాలను కచ్చితం గా అనుసరి ంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించి అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమా లను బలోపేతం చేయాలని పిలు పు నిచ్చారు. ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని "సామాజిక న్యాయం అమలు చేయాలి", "రాజ్యాంగ విలువలను రక్షించాలి" "అణగారిన వర్గాలకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ఎ.పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, ఈ.కుల్లాయి స్వామి, మేకల రమేష్, మల్లికార్జున, వై.రామాం జనేయులు, పార్వతీ ప్రసాద్, రూర ల్ మండల కార్యదర్శి జి. నరేష్, నాయకులు శ్రీకాంత్ బి.కె.ఎస్ మండల సహాయ కార్యదర్శి ఆనంద్, నగర కార్యవర్గ సభ్యులు అల్లిపీరా, ఎల్లుట్ల నారాయణస్వామి, చాంద్ భాషా, గదిలింగప్పా, శ్రీనివాస్, రాజు, యాదవ్, సుందర రాజు, యశోదమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ సమస్యల పరిష్కారం కోసం 1912 - ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

సీఎం డి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబరు: 1912ను సంప్రదించవచ్చని ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. సోలార్ విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వినియోగ దారులు కాల్ సెంటర్ కి కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాల్ సెంటర్లో సోలార్ సంబంధిత ఫిర్యాదులను కూడా నమో దు చేసే సౌకర్యాన్ని నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపా రు. వినియోగదారులు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా మొబ ైల్ ఫోన్ ద్వారా స్క్రీన్ పై 5 అంకెను నొక్కి సోలార్ విద్యుత్ పిర్యాదులను నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధా రంగా నిర్దిష్ట సమయ ంలోగా సంబంధిత సోలా ర్ పరికరాల విక్రేత సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమస్యను పరిష్కరి ంచిన వెంటనే వినియోగదారునికి ఫీడ్ బ్యాక్ కాల్ చేయబడుతుందని, వినియోగదారుడు ఇచ్చే ఫీడ్ బ్యా క్‌కు అనుగుణంగా పిర్యాదును చేయవచ్చు నన్నా రు. సంస్థ పరిధిలోని అనంతపురం, శ్రీ సత్యసాయి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్న మయ్య, కడప, కర్నూలు, నంద్యాల, జిల్లాల విని యోగదా రులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

## చెత్త సేకరణకు పంచాయితీకి ట్రాక్టర్ ను అందించిన కెనరా బ్యాంక్

మాట్లాడుతున్న గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామపంచాయతీలో గల కెనరా బ్యాంకు సేవలు గ్రామ పంచాయతీకిఆదర్శనీయమని గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారి పద్మావతి పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమములో భాగంగా కెనరా బ్యాంక్ వారు గ్రామపరిశుభ్రతను మెరుగుపరచడానికి చియ్యేడు గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ కోసం ట్రాక్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా జనరల్ మేనేజర్ ఐ పాండురంగ మిథంతయ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు హాజరై గ్రామాభివృద్ధికి బ్యాంకు తరఫున అందిస్తున్న సహకారం గురించి తెలియజేశారు.

గ్రామ పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతా వరణం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. గ్రామ ప్రజలం దరూ బ్యాంక్ అందిస్తున్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకొని తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకోవాలని ముఖ్య అతిథులు సూచించారు. పొదుపు, రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ వంటి సేవలను ఉపయోగించి స్వయం అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. టుగెదర్, వె కెన్ అనే సందేశంతో గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ రెడ్డి, పంచా యతీ అభివృద్ధి అధికారి పద్మావతి మరియు గ్రామ ప్రజలందరూ కెనరా బ్యాంక్ యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపా రు. గ్రామ అభివృద్ధి , పరిశుభ్రత కార్యక్రమాలకు భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగా లని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సామా జిక బాధ్యతతో ముందుకు వస్తున్న కెనరా బ్యాంక్," సేవలు ఆదర్శప్రా యమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏ సీచైర్మన్, లక్ష్మీ నారాయణ, ఉప సర్పంచ్ చెన్న య్య, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, మేనే జర్ చందన్ మార్, బ్యాంకు ఉద్యో గులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## వైసిపి వికృత రాజకీయం...

### వైసిపి సభ్యుల తీరును తీవ్రంగా ఖండించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్.. క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు..

అనంతపురంవైద్యం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వైసిపి వికృత రాజకీయాలకు చట్టసభలను వేదికగా చేసుకోవడం సిగ్గు చేటు. పెద్దల సభ అయిన శాసనమండలిలో కాళ్ళకి చెప్పులు వేసుకుని వెం "న్న చిత్రపటంతో వైసిపి సభ్యుల దురుసు ప్రవర్తన యావత్ హిందూ సమాజాన్ని, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే వైసిపి సభ్యులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. హిందూ సమాజానికి వైసీపీ సభ్యులు క్షమాపణ చెప్పకపోతే తప్పదని టీసి వరుణ్ హెచ్చరిం చారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి దుశ్చర్యలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు వరుణ్ పిలుపునిచ్చారు.

## ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పుట్లూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓబుళరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రవేశం కొరకు ఏప్రిల్ 12వతేదీ ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఆదర్శ పాఠశాలలో ప్రవేశపరీక్ష వుంటుందన్నారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదర్శ పాఠశాలలో చేరే విద్యార్థులు జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివినవారై వుండాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొంది వుండాలన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 23వతేదీ నుండి మార్చి 31వతేదీలోపు ప్రవేశ రుసుము చెల్లించి ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలన్నారు. పరీక్షా రుసుము ఓసి, బిసలకు 200 రూపాయలు, ఎస్‌సి, ఎస్‌టిలకు 125 రూపాయలు వుంటుందన్నారు. 6వ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్షల్లో ఓసి, బిసి విద్యార్థులు 35 మార్కులు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు 30 మార్కులు సాధించాల్సి వుంటుందని ఆయన తెలియచేశారు.

## బళ్లారిలో శ్రీ కనక దుర్గమ్మ రథోత్సవం:

### ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు.

బళ్లారి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఫిబ్రవరి 24న బళ్లారి నగరంలో నిర్వహించనున్న శ్రీ కనక దుర్గమ్మ సిడిబండి రథోత్సవం సందర్భంగా ప్రజల సౌకర్యార్థం పోలీస్ శాఖ ప్రత్యేక పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టింది.మోకా వైపు నుంచి వచ్చే వాహనాలకు అల్లం సుమంగళమ్మ కళాశాల ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. కప్పగల్ ప్రాంతం నుంచి వచ్చే వారికి కిత్తూరు రాణి చెన్నమ్మ పాఠశాల ఆవరణలో వాహన నిలుపుదల సదుపాయం కల్పించారు.సిరుగుప్ప, హోసపేట దిశల నుంచి వచ్చే వాహనాలకు బసవ భవన్ మరియు జిల్లా కేంద్ర కారాగారము ముందు ఖాళీ ప్రదేశాన్ని పార్కింగ్ కోసం కేటాయించారు. బెంగళూరు రోడ్ మరియు అనంతపురం వైపు నుంచి వచ్చే వాహనాలకు కమ్మ భవన్ ముందు మరియు మున్సిపల్ కళాశాల ఆవరణలో నిలుపుదల సదుపాయం ఏర్పాటు చేశారు.

## వివాహవేడుకకు హాజరైన బొమ్మన శ్రీరామ్ రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బొమ్మన శ్రీరామిరెడ్డి

శింగనమల,

ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నార్పల మండలపరిధిలోని లోని దిగుమర్రి గ్రామం నందు శుక్రవారం జరిగిన వివాహవేడు కకు మాజీ సింగిల్ విండో అధ్య క్షుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి హాజ ై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట నరసా పురం గోపాల్ రెడ్డి. నార్పల లోక నాథ్‌రెడ్డి. శివపురం తిరుపతయ్య. పి రమణారెడ్డి .తదితరులు హాజరయ్యారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

### ఏడుగురుపై నమోదు - ఎస్ఐ గౌతమ్

ఆత్మకూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఆత్మకూరు పోలీసులు శుక్రవారం దాడులు జరిపారు.పి.యాలేరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారనే విశ్వనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ గౌతమ్ తమ సిబ్బందితో కలసి

## అనంతపురం సర్వజనాసుపత్రిలో సమస్యలపై వాణి వినిపించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### - 1200పడకలకు తగిన విధంగా బడ్జెట్, సౌకర్యాలు కల్పించాలని వినతి

అనంతపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లా కేంద్రంలోని పెద్దాసుపత్రిలో నెలకొన్న సమస్యల్ని, రోగులు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఉదయం పలు అంశాల గురించి వివరణ కోరారు. ముఖ్యంగా సర్వజనాసుపత్రిలో పరిస్థితులను, ఆగిన నిర్మా ణాల గురించి ప్రస్తావించారు. అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు అతి పెద్ద ఆసుపత్రి ఇదేనని.. అయితే అందుకు తగిన విధంగా ఇక్కడ సౌకర్యాలు లేవన్నారు. పెరుగుతున్న జనాభా, ఆసుపత్రిలో అందిస్తున్న వినూత్న సేవల దృష్ట్యా.. ఇతర జిల్లాల నుండి కూడా రోగులు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో 2వేల మందికి పైగా అవుట్ పేషెంట్లు, 1200మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. కానీ ప్రస్తుతం 560పడకలు గానే ఆసుపత్రి ఉందని.. అం దుకే ఆసుపత్రిని 1205 పడకలకు అధికారికంగా పెంచాలని ఎమ్మెల్యే దగ్గు పాటి కోరారు. ఔషధాలు, శస్త్రచికిత్స సామగ్రి, ల్యా బ్ కెమికల్స్ కోసం తగినంత నిధులు మంజూరు చేయలేదన్నారు. డ్రగ్స్ కోసం అవసరమైన బడ్జెట్ 17.19 కోట్లు కాగా 10.88 కోట్లు మాత్రమే విడుదలవుతోందన్నారు. దీని వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారని.. సర్జికల్స్ ఇతరత్రా సామాగ్రి అవస రాల కొరకు అవసరమైన బడ్జెట్ 79.35 కోట్లు కాగా 75.92 కోట్లు మాత్రమే విడుదలవు తోందన్నారు. అందుకే బడ్జెట్ ను కూడా వెంటనే పెంచాలని ఎమ్మెల్యే దగ్గుపాటి కోరారు. మాతాశిశు బ్లాక్ నిర్మాణం కోసం 300 కోట్లు మంజూరు చేసి..600 పడకల ఎంఎ హెచ్ బ్లాక్ ప్రతిపాదించారు కానీ.. ఆర్.అండ్.బి అధికారులు స్థలం హ్యాండ్ ఓవర్ చేయలేదన్నారు. ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేసినప్పటికీ.. భవనం నిర్మాణం పూర్తయినా సిబ్బంది పోస్టులు భర్తీ చేయలేదన్నారు. సర్జికల్ బ్లాక్ నిర్మాణం బి+7 గా ప్రతిపా దించినప్పటికీ ప్రస్తుతం బి+1 మాత్రమే నిర్మిస్తున్నారని.. అవి కూడా 40 పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. వీటిపై స్పందించి తగిన నిధు లు మంజూరు చేసి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు..

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## పలు శంకుస్థాపనల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి బిజీ...బిజీ

### - రూ.50 కోట్లతో మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తాడిపత్రిఅర్బన్,
ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తాడిపత్రిలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి శుక్రవారం మూడు శంకుస్థాపనలతో బిజీ బిజీగా గడిపారు. మొదట నందలపాడులో దాదాపు 6 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీకి విద్యుత్ సరఫరా కోసం నిర్మించనున్న ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అర్జాస్ స్టీల్ ప్లాంట్ సమీపంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి 4.05 కోట్లతో నిర్మించనున్న నీటిశుద్ధి కేంద్రానికి భూమిపూజ చేశారు. జె.సి పార్కు వద్ద దాదాపు 40 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మల్టీ కమర్షియల్ కాంప్లెక్స్‌కు తన తండ్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాక ర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్త యితే మున్సిపాలిటీకి ప్రతి నెలా లక్షల్లో ఆదాయం సమకూరనుంది. సోలార్ విద్యుత్ ప్లాంట్ దాదాపు 3 నెలల్లో పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్ రఘుతో ఒప్పందంనచేసుకున్నారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ వల్ల తాడిపత్రి మున్సి పాలిటీకి ప్రతి నెలా దాదాపు 20 నుండి 25 లక్షల రూపాయలు ఆదా అవుతుంది. భూగర్భ మురుగునీటి శుద్ధి కేంద్రం పూర్తయితే అర్జాస్ స్టీల్‌కు నీటి సరఫరా చేస్తే ఆ నీటి వల్ల మున్సిపాలిటీకి మరింత ఆదాయం సమకూ రనుంది. జె.సి పార్కు వద్ద ఏర్పాటు చేయ నున్న మల్టీ షాపింగ్ కాంప్లెక్స్‌లో 2 సినిమా థియేటర్లు, ఫుడ్ కోర్టు, కాఫీ బార్, ఆర్ట్ గ్యాలరీ, ఈ లర్నింగ్, రెస్టారెంట్, హోం థియేటర్, తదితర ఆధునిక సౌకర్యాలను తాడిపత్రి వాసులకు అందించనున్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ శివరామ కృష్ణ, మార్కెట్ యార్డుచైర్ పర్సన్ భూమా నాగరాగిణి, వైస్‌చైర్మ న్లు తలారి అరుణ, షెక్షావలి, టిడిపి కౌన్సిలర్లు, మున్సి పల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుజాత, సర్వేయర్ కౌసల్య, టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌వి రవీంద్రారెడ్డి, టిడిపి పట్టణాధ్యక్షులు టాటా హాజీ, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సంస్థ ప్రతినిధులతో అగ్రిమెంట్ చేసుకుంటున్న దృశ్యం

అర్జాస్ స్టీల్ ప్లాంట్ వద్ద ట్రీట్ మెంట్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

షాపింగ్ కాంప్లెక్స్ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

## నేటి నుండి చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### నేటి రాత్రి కంకణాధారణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ఉరవకొండ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్ర మోళీశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు నేటి నుండి (శనివారం) ప్రారంభం కానున్నాయి. వారం రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరగనుండగా శనివా రం రాత్రి కంకణధారణ కార్యక్రమంతో ఉత్సవాలకు అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహాస్వామి, ఉత్తరాధికారి డాక్టరు కరి బసవరాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ విస్తృత ఏర్పాట్లు చేయించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని మఠం ప్రాంగణంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుండడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 21న కంకనాధారణ, 22న నాగాభరణ ఉత్సవం, 23 న నెమలి వాహ నో త్సవం, 24న పీఠా ధిపతుల అడ్డపల్లకి ఉత్సవం, రాత్రి ఐరా వత వాహనోత్స వం, 25న మధ్యా హ్నం మహాగ ణారా ధన, రాత్రి బసవేశ్వర వాహనో త్సవం, 26న సాయంత్రం 4.35 గంట లకు చంద్ర మోళీశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం, 27న లంకదహన కార్యక్రమం, 28న అశ్వ వాహనోత్సవం అనంతరం వసంతో త్సవంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్న బసవ రాజేంద్ర స్వామి

ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి

## ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి

### అసెంబ్లీ లో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబును పుట్టపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో కోరారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ట్రాన్స్ జెండర్లు సమస్యలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ వేదిక ద్వారా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ట్రాన్స్ జెండర్లు డిగ్రీ,నర్సింగ్ ,బిటెక్ వంటి టెక్నికల్ కోర్సులు పూర్తి చేసినవారు ఉన్నారని. గత జనవరిలో మహిళా శిశు సంక్షేమం,వయో వృద్ధులు ,వికలాంగులు ,ట్రాన్స్ జెండర్లు సంక్షేమ అభివృద్ధిపై తిరుపతి లో శాసన సభ మహిళా కమిటీ సభ్యులు పర్యటించినప్పుడు ట్రాన్స్ జెండర్లు పలు సమస్యలను కమిటీ సభ్యురాలైన తన దృష్టికీ తీసుకొచ్చారని గుర్తు చేశారు. బాగా చదువుకొన్నప్పటికీ ఎలాంటి ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ట్రాన్స్ జెండర్లు కోరినట్లు తెలిపారు. అదే విధంగా వీరికి బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వడం లేదని కనీసం స్వయం ఉపాధి కింద ఆర్థిక రుణాలు బ్యాంకులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ట్రాన్స్ జెండర్లు సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వానికి కోరారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి

## ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూమి సేకరణ, భూమి బదలాయింపు వేగవంతం చేయాలి

### - పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేయాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

జిల్లాలో ఆయా ప్రాజెక్ట్ లకు సంబంధించి భూమి సేకరణ, భూమి బదలాయింపు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబం ధించి భూసేకరణ, తదితర అంశాలపై సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ భూమి సేకరణ కేసులు, భూమి బదలాయింపు ప్రతిపాదనల పురోగతిని జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల ఖచ్చితత్వం, నిబంధనల ప్రకారం చర్యలు, ప్రతిపాదనల సమర్పణలో ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేక రణ, భూ బదలాయింపులను పెండి ంగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారులు, రైల్వే, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పెండి ంగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేసి పంపిం చాలన్నారు. ఈ సమావే శంలో ఎన్.హెచ్ పిడి తరుణ్, నెడ్ క్యాప్ అధికారి కిషోర్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

## యువ శక్తి దేశ నిర్మాణానికి ప్రధాన బలం

### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 20.ప్రభాతవార్త

యువ శక్తి దేశ నిర్మాణానికి ప్రధాన బలం అని బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.భారతీయ యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా అధ్యక్షులుగా శివ తేజశ్వర్ రెడ్డి బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ మోర్చా కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేసి పార్టీ బలోపేతానికి తోడ్పడాలని సూచించారు.బాధ్యతలు చేపట్టిన తేజశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లా వ్యాప్తంగా యువతను సంఘటితం చేసి పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో యువ మోర్చా మాజీ అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ ,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు హరి కృష్ణ , అజేష్ యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట సూర్యప్రకాష్ రెడ్డి గారు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, శ్రీదేవి , బీజేవైఎం అధికార ప్రతినిధి అశోక్ నాయుడు , రాష్ట్ర పాలసీ రీసెర్చ్ కన్వినర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

## విద్యుత్ బస్సులను వ్యతిరేకించం

### - నిర్వహణ ఆర్టీసి ఆధ్వర్యంలో కొనసాగించాలి - 'ప్రవేటు' నిర్వహణ భవిష్యత్ మనుగడకు ముప్పు

### - ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

అనంతపురం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించడంలేదని, నిర్వహణ ఆర్టీసి ఆధ్వర్యంలో కొనసాగించాలని, ప్రవేటు వ్యక్తుల ద్వారా నిర్వహణ కొనసాగిస్తే ప్రభుత్వ రవాణాసంస్థ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని ఏపి పిటిడి (ఆర్టీసి) ఎప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసి డిపో ఎదుట ఉమ్మడి జిల్లాల కమిటి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు డిపో అధ్యక్షుడు ఎస్.హెచ్.ఆర్.ఖాన్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నాగార్జున రెడ్డి, రాష్ట్ర నిర్వహణ కమిటి సభ్యుడు సి.నబిరసూల్, జోనల్ అధ్యక్షుడు పి.ఎస్.ఖాన్, జోనల్ ప్రచార కార్యదర్శి డి.ఓ.రత్నం, జోనల్ నాయకులు కె.కొండయ్య, జిల్లా అధ్యక్షుడు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి కె.కల్పప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసిలో స్త్రీశక్తి పథకం ప్రారంభం కాకముందు రాష్ట్రంలో రోజూ 35లక్షల మంది ప్రయాణం చేసేవారని, పథకం అమలు చేయడం వల్ల ప్రస్తుతం అదనంగా ప్రతి రోజూ 15 నుంచి 20లక్షల మంది ప్రయాణం చేస్తున్నారన్నారు. ఈ తరుణంలో గతంలో వున్న బస్సులతోనే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, దాడు లు జరిగినా ఓర్పు,సహనంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పెరుగుతున్న జనాభాకు అదనంగా 3వేల బస్సులను పెంచాలని, ప్రస్తుతం వున్న ఖాళీలు, భవిష్యత్ రిటైర్‌మెంట్స్‌ను దృష్టిలో పెటుకుని కనీసం 10వేల మంది సిబ్బందిని అన్ని కేటగిరీలల్లో నియమిం చాల్సిన అవసరం వుందన్నారు. ఈ తరుణంలో ఉద్యోగులు బస్సులు పెంచాలని డిమాండ్ చేస్తుండగా విద్యుత్ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ప్రవేటు ఆపరేటర్ల (పిపిపి విధానం) ద్వారా నిర్వహణ చేస్తామనడం హాస్యాస్పదంగా వుందన్నారు. దశాబ్దాలు కలిగిన చరిత్ర ఆర్టీసీదని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ లను వినియోగించుకుని ఆర్టీసినే స్వతంత్రంగా కొనుగోలు చేసి నిర్వహి ంచాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో కాలుష్య నియంత్రణ పేరుతో తిరుపతి-తిరుమల కొండపైకి మేఘా సంస్థ ద్వారా 100 విద్యుత్ బస్సులను అలిపిరి డిపోలో ప్రవేశపెట్టారని అయితే ప్రస్తుతం 50 బస్సులు ఒన్‌మ్యాన్ సర్వీసు ద్వారా తిప్పుతున్నారని, మిగిలిన వాటిని నిర్వహణ చేతకాక నెల్లూరు, మదనపల్లి, కడప ప్రాంతాలకు పంపుతున్నారన్నారు. వీటన్నింటిని ప్రవేటు వ్యక్తుల ద్వారా తిప్పుతున్నారని, ఒక ఆర్టీసి ఉద్యోగి కూడా పంపించకుండా పూర్తిస్థాయి ప్రవేటీకరణకు శ్రీకారం చుట్టడానికి ఇదొక ఉదాహరణగా వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం జి.ఓ.నెం.88 పేరుతో డిసెంబరు 11,20 24 లో ఇచ్చిన ఆదేశాల మేరకు 2029కి ఆర్టీసి బస్సులన్నీ 100శాతం విద్యు త్ బస్సు లుగా మార్చాలని స్పష్టం చేసిందన్నారు. ఈ తరుణం లోనే పూణేకి చెందిన పినాకి ల్ సంస్థ ద్వారా 750 విద్యు త్ బస్సులను త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా 11 నగర, పట్టణా ల్లోని 12 డిపోల్లో ప్రవేటు ఆపరేటర్ల ద్వారా తిప్పడానికి సన్నాహాలు చేస్తుందని, తక్షణం ఈ విధానాన్ని ఉపసహరి ంచుకుని ఆర్టీసి ద్వారా నిర్వహణ కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంస్కరణలు అమలు చేయడం వల్ల 70ఏళ్ల చరిత్ర కల్గిన ఆర్టీసిని నిర్వీర్యం చేసి ప్రవేటు వ్యక్తులకు అప్పగించడమే లక్ష్యంగా వుందని తక్షణం దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్టీసిని పరిరక్షించాలని లేకుంటే భవిష్యత్‌లో ఉద్యోగ భద్రత, ఆర్టీసి రక్షణ కోసం ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నాకు జిల్లా పరిధిలోని 7 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు(కండక్టర్, డ్రైవర్లు)తో పాటు సత్యసాయి జిల్లా నాయకులు హాజరైయ్యారు.

మాట్లాడుతున్న ఆర్టీసి ఎంప్లాయిస్ నాయకులు, హాజరైన ఉద్యోగులు

## లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ హర్షదాయకం

### - ఆలయ చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

లేపాక్షి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను శుక్రవారం లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ లేపాక్షిలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యేకు వివరిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడం పట్ల చైర్మన్ కరణం రామానందన్‌ను ఎమ్మెల్యే బాలకృష్ణ అభినందించారు. స్థానికులు, అధికారులు, నాయకులతో కలిసి శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నంది విగ్రహాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.

ఎమ్మెల్యే బాలకృష్ణకు నంది విగ్రహం అందచేస్తున్న రామానందన్

## అంగరంగ వైభవంగా సిద్ధేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

( మొదటి పేజీ తరువాయి ) మరియు విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . అదేవిధంగా స్వామివారి బ్రహ్మరథోత్సవం సందర్భంగా దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ ఆధ్వర్యంలో విశేష పూజలు అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో మరియు వద్దికేర గ్రామం నుండి వచ్చిన వివిధ కళాకారుల నృత్య ప్రదర్శనలు వీరగాసే సాంస్కృతిక కార్యక్రమాల నడుమ విశేష పూజల అనంతరం బ్రహ్మరథోత్సవం వద్దకు ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. రంగురంగుల పూలతో అలంకరణ చేసిన బ్రహ్మ రథోత్సవానికి పురోహితులు రథాంగ హోమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తిని బ్రహ్మకరథోత్సవములో ఉంచారు. సందర్భంగా భక్తులు హర హర శంభో శంకర అని శివ నామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి మరియు కుటుంబ సభ్యులు దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి అనంతరం రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కేఎన్ఎమ్ నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జయకుమార్, మండల క్లస్టర్ కన్వీనర్లు నవీన్ కుమార్ ,కృష్ణమూర్తి, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్, చెన్నప్ప, తెలుగు యువతఉపాధ్యక్షుడు రఘు తదితరులు పాల్గొన్నారు. భక్తులు మొక్కుబడిగా అరటిపండ్లు బెల్లం రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నా రు. బ్రహ్మ రథోత్సవ వేడుకల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడు తదితర ప్రాంతాల నుం చి భక్తులు పాల్గొని మానవాకృతిలో దర్శన మిచ్చే శివునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బ్రహ్మ రథోత్సవ వేడ ుకలను విజయవం తంచ ేశారు. ఈ కార్యక్ర మంలో మడకశిర సిఐ రాజ కుమార్ సుబ్ర హ్మణ్యం, అమరాపురం ఎస్సై వలిభాష, ఆగలి మడకశిర గుడ ిబండ ఎస్సైలు మరియు ఏఎస్ఐలు రామాంజనేయులు తమ సిబ్బందితో పాల్గొని గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంల. భక్తులు మొక్కుబడిగా అరటిపండ్లు బెల్లం బొరుగులను పెద్ద రథానికి విసిరి మొక్కు బడి తీర్చుకున్నారు. మండల స్థాయి అధికారులు తహసిల్దార్ లక్ష్మీన రసింహం ఎంపీడీవో రామారావు ఆర్ఐ విన్సెంట్ పాల్ తదితరులు పాల్గొన్నారు. మద్దనకుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ ఈరలింగప్ప ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు పానకం పెసరలు, మజ్జిగలను పంపిణీ చేశారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో బ్రహ్మరథోత్సవం సందర్భంగా భక్తులకు దాహార్తి తీర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వీరలింగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప,కృష్ణమూర్తి, తిప్పజ్జ,, ఓంకార్ స్వా మి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి దయానంద్ ప్రకాష్ శ్రీనివాస్, గౌడ రంగప్ప, మహాలింగప్ప,విజయ్ గౌడ్, తదితరులుపాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు దేవాదాయశాఖ మరియు ఆలయ కమిటీ వారిచే సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిద్ధేశ్వర స్వామికి విశేష పూజల దృశ్యం

## తాడిపత్రిలో ఏదో మహత్యం ఉంది

### -అందరికి తిండి దొరుకుతుంది - 500 ఏళ్ల కిందటే మహిమాన్విత ఆలయాలు నిర్మించారు

### - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తాడిపత్రిలో ఏదో మహత్యం వుందని 500 సంవత్సరాల క్రితమే శ్రీకృష్ణదేవరాయలు వంశీయులు తాడిపత్రి స్థల మహత్యాన్ని గుర్తించి హరిహరుల ఆలయాలను ఏర్పాటు చేశారని స్థల మహత్యం వల్ల తాడిపత్రిలో వున్న ప్రతి ఒక్కరికి మూడు పూటలా తిండి దొరుకుతోందని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జె.సి పార్కు వద్ద దాదాపు 40 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మల్టీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో జన్మించిన ప్రతి ఒక్కరూ పుణ్యాత్ములన్నారు. తాడిపత్రిలోని భూమి యొక్క శక్తిని చూసి దాదాపు 500 సంవత్సరాల క్రితమే విజయనగర సామ్రాజ్య వంశీయులు అద్భుతమైన ఆలయాలు నిర్మించారని ఇది తాడిపత్రి యొక్క మహత్యమన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో సోలార్ విద్యుత్ ప్లాంట్ లేదని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం